# అపోహ

– ముద్దంశెట్టి హనుమంతరావు




ఆఫీసుకి వేళవుతోందని, ప్రకాశం హడావిడిగా తయారయ్యాడు. టేబులు మీదున్న స్కూటరు తాళాలు తీసుకుని బయల్దేరుతూ-

"సరస్వతీ, నేను ఆఫీసుకి బయలుదేరుతున్నాను. ఓసారి ఇలారా..." లోపలికి కేక వేశాడు, హెచ్చించిన స్వరంతో.

"ఇదిగో వస్తున్నానండీ" లోపల్నించే సమాధానం చెబుతూ, చరచరా వచ్చింది, సరస్వతి.

"ఎదురుగా రామరి! మర్చిపోయావా?" అన్నాడు ప్రకాశం.

"అయ్యో నామతి మండిపోను..." అంటూ నాలుగడుగులు ముందుకు పోయి, వెనక్కి తిరిగి, భర్తకి ఎదురుగా నడిచివచ్చింది, సరస్వతి.

ప్రకాశం, భార్యకేసి క్షణంపాటు అలా చూస్తూ వుండిపోయాడు. ఇంత వయసు వచ్చినా, చెక్కుచెదరని భార్య అందం, అతనికి గిలిగింతలు పెట్టింది.

భర్త, తనని అలా కళ్ళార్పకుండా చూస్తూ వుంటే, సిగ్గుతో తలదించేసుకుంది, సరస్వతి.

"అబ్బ! ఏవిటండీ అలా చూస్తున్నారు? నాకు సిగ్గేస్తోంది బాబూ" సిగ్గుతో ఆమె బుగ్గలు గులాబీ మొగ్గలే అయినాయ్.

ప్రకాశం, నవ్వుగా మందహాసం చేశాడు.

"ఏమీలేదు సరస్వతీ! ఈరోజు నువ్వు ఎంత అందంగా కనిపిస్తున్నావో తెలుసా?" నవ్వుతూ అన్నాడు.

"ఛా.... చాల్లెండి. ఈ వయసులో ఏవిటండీ ఆ మాటలు! మరో సంవత్సరం తర్వాత పదవీవిరమణ చేస్తున్నారన్న విషయం మర్చిపోకండి. ఆఫీసుకి వేళవుతోంది. గుర్తుంచుకోండి." అంది ఓరగా చూస్తూ.

ప్రకాశం, మొహం ముడుచుకున్నాడు. "ఊ... అంతేలే... వస్తా" అంటూ బుంగమూతి పెట్టుకుని బైటికి నిష్క్రమించాడు.

సరస్వతి కిలకిలా నవ్వుకుంటూ తలుపువేసి లోపలికి వచ్చి, అద్దం ముందు వయ్యారంగా నిల్చుంది.... ముసిముసిగా నవ్వుకుంది.

★ ★ ★

ఓరోజు మధ్యాహ్నం ఒంటిగంట దాటి పది నిముషాలయింది. సరస్వతి భోజనం ముగించి, కాస్సేపు నడుం వాల్చాలని మంచం మీద కూచునేసరికి 'పోస్ట్' అన్న కేక వినిపించిందామెకి. వెళ్ళి తలుపు తెరిచింది. పోస్టుమేన్ ఒక పోస్టు కార్డు, మరో వివాహ ఆహ్వాన పత్రిక, ఆమెకి అందజేసి వెళ్ళిపోయాడు. తలుపు వేసి లోపలికి వెళ్ళిన సరస్వతి, మంచమ్మీద జేరబడి మొదట వివాహ ఆహ్వాన పత్రిక తీసి చదివింది. ఆ వివాహం గురించి, ముందుగానే ఆమెకి తెలుసు. దగ్గరి బంధువులే. వివాహం, తిరుపతి పుణ్యక్షేత్రంలో జరిపిస్తున్నారు. బోలెడు వ్యవధి వుంది. తప్పకుండా వెళ్ళాలనే నిర్ణయించుకుంది. వెళ్తే పుణ్యమూ, పురుషార్థమూ రెండూ దక్కుతాయనుకుంది. ఆ ఆహ్వానాన్ని పక్కనబెట్టి, పోస్టుకార్డు ఎవరి దగ్గర్నుంచి వచ్చిందోనని చదివింది.

'ప్రియమైన ప్రకాశంకి,

శనివారం రాత్రి బయల్దేరి, ఆదివారం మీ ఇంటికి వస్తున్నాను. ఎన్నో విషయాలు మాట్లాడుకోవాలి. ముఖతః మాట్లాడుకుందాం.

నీ - విజయ'.

సరస్వతి షాక్ తింది. ఆమె గుండెలో రాయి పడింది. హృదయస్పందన అధికమయ్యింది. మొహం, కళావిహీనమయ్యింది. ఒక విధమైన ఆరాటం, ఆందోళన, ఆవేశం, ఆమెని వివశురాల్ని చేసినాయ్. ఆలోచనల్లో పడింది. ఎవరీ విజయ? ఆమెతో, ఈయనకి సంబంధం యేమిటి? ఎన్నాళ్ళ నుంచి ఈ నాటకం సాగుతోంది? ఎన్నోవిషయాలు మాట్లాడుకోవాలని రాసింది... ఏవిటా విషయాలు? ఎంతో మంచివారనుకున్న ఈయన ఇటువంటి వెధవపని చేస్తారా! తనని ఈవిధంగా మోసగిస్తారా! చివరికి, ఎమైనా మగబుద్ధి చూపించుకున్నారన్న మాట!... ఆలోచిస్తున్నకొద్దీ, ఆమెకి మతిపోతోంది. కళ్ళల్లో కన్నీరు చిప్పిల్లి, చెక్కిళ్ళ పైకి జాలువారింది. అలా మంచం మీదే నిర్ప్రాణంగా వుండిపోయింది.

సరస్వతికి నిద్రపట్టలేదు. కాస్సేపటి తర్వాత, లేచింది. చేతిలో వున్న వివాహ ఆహ్వాన పత్రిక మాత్రమే "టీపాయ్‌మీద పెట్టి, పోస్టుకార్డుని, తన బీరువాలో బట్టల అడుగున దాచింది, అదో అమూల్యమైన వస్తువులా.

★ ★ ★

సాయంత్రం ఆరుగంటలకి, ప్రకాశం ఆఫీసునుంచి వచ్చాడు. అతనిలో వుత్సాహం వురకలు వేస్తోంది. ఆ వుత్సాహంతోనే, వస్తున్నపుడు మల్లెపూలు కొని తీసుకొచ్చాడు.

తలుపు తీసిన సరస్వతిని చూసి, మొహం చిట్లించుకున్నాడు ప్రకాశం. ఆమె ఉదయంలానే సింగారించుకుని ఎదురవుతుందని వూహించాడు. కాని, అలా జరక్కపోవడంతో, నిరుత్సాహపడ్డాడు. సంస్కారహీనంగా వున్న ఆమె జుత్తు, జిడ్డువారుతోన్న మొహం, అతనికి జుగుప్స కలిగించాయి. నీరసంగా లోపలికి వచ్చేశాడు.

తలుపు వేసుకుని వచ్చిన సరస్వతి, భర్త చేతిలోని పొట్లం చూసింది.

"ఆ పొట్లం ఏవిటండీ?" ప్రశ్నించింది సరస్వతి.

"మల్లెపూలు తీసుకొచ్చాను సరూ! నువ్వు తలుపు తీసినప్పుడే, ఆప్యాయంగా ఆ పువ్వుల్ని నీకు అందివ్వాలనుకున్నాను. కాని... కాని... నువ్వు ఉదయం కనిపించినట్టుగా ఆకర్షణీయంగా అగుపించలేదు. సంస్కారరహితంగా, ఓ పనిమనిషి కంటే అధ్వాన్నంగా అగుపించావు. నాలోని ఉత్సాహం, ప్రేమ, అనురాగం అన్నీ పటాపంచలయ్యాయి" నిట్టూర్పు విడుస్తూ అన్నాడు ప్రకాశం.

"ఓ! అలాగటండీ! నామీద మీకు ఎంత గొప్ప ప్రేమ ఒలికిపోతోందని!" వెటకారంగా దీర్ఘం తీస్తూ అంది సరస్వతి.

ప్రకాశం, ఆశ్చర్యంతో కళ్ళింతలు చేసుకుని భార్యకేసి చూశాడు.

"ఏవిటి నువ్వంటున్నది సరూ! నీమీద నాకు ప్రేమ లేకపోవడం ఏవిటి? నా కళ్ళల్లో, నా గుండెల్లో, ఎక్కడ చూసినా, నీ రూపమే కనిపిస్తుంది కదా! ఈరోజు, వింతగా మాట్లాడుతున్నావేమిటి?" అన్నాడు ప్రకాశం.

"ఆ! ఆ! నా రూపమే కనిపిస్తుందో, లేక ఇంకెవరి రూపం కనిపిస్తుందో, మీకే తెలియాలి. ఇంక నటించకండి. ఆ పువ్వులేవో, మీకోసం మోజు పెంచుకుని మనింటికి వస్తోన్న అమ్మాయికే ఇవ్వండి. ఆమె ఎంతగానో ఆనందించి, మిమ్మల్ని ఆనందాంబుధిలో ఓలలాడిస్తుంది. అంతేగాని, నాకోసం అనవసరంగా డబ్బు తగలెడతా రెందుకు?" హస్త విన్యాసం చేస్తూ, కోపంగానే అంది సరస్వతి.

విస్తుపోయాడు ప్రకాశం. భార్య ఎందుకు అలా అంటున్నదో, అతనికి అర్థం కాలేదు. ఇన్నేళ్ల సంసారబంధంలో, ఏనాడూ భార్యనోట రాని ఈ అభియోగం ఈరోజు వింటున్నందుకు, అతనికి ఆశ్చర్యమేకాదు - ఆందోళనా కలిగింది. సరస్వతిలో ఎందుకీమార్పు వచ్చింది? కారణం ఏమైనా

## చిలిపిపాత్రలు చేస్తా!

నేను చేసిన మంచిపనో చెడ్డపనో వయసుకి మించిన పాత్రలుచేయడం. ఆర్టిస్ట్‌గా పేరొచ్చింది కానీ అంతకు మించి... నేనేదో మహాసీనియర్‌ని అయినట్టు, నాతో పవన్‌కళ్యాణ్, మహేష్‌బాబు లాంటి ఆర్టిస్ట్‌లు నటిస్తే జనం రిసీవ్ చేసుకోరన్నట్టూ పుకార్లు బయల్దేరాయి. పుకార్లంటే నేను నమ్మను గాని విన్నాను. అందుకే నా తడాఖా చూపించాలనుకుంటున్నాను. సాధ్యమయినంత వరకు ఈ సంవత్సరం చిలిపి పాత్రలు చేయాలని నిర్ణయించుకున్నాను. 'అల్లరిపిల్ల' చిత్రం ఎంత హిట్ అయిందో మీకు తెలుసుగా! అంటోంది మీనా. గుడ్‌లక్.





## రమ్యకృష్ణ డైలమా

నేను పెర్‌ఫామెన్స్ పాత్రలు చేసినపుడు ప్రేక్షకుల్నించి వచ్చిన రెస్పాన్స్ గ్లామరు పాత్రలు చేసినపుడు రాదు. కారణం ప్రేక్షకులు నానుంచి అదే కోరుకుంటున్నారేమో అయితే.... నేను 'నరసింహ'లో చేసిన డీ-గ్లామర్ పాత్రని కూడా ప్రేక్షకులు విపరీతంగా రిసీవ్ చేసుకున్నారు. రజినీతో పోటీపడి నటించారు అంటూ ఏకగ్రీవంగా ఒప్పుకున్నారు. అలాగే అమ్మవారి పాత్ర చేసినా మీరు అచ్చం అమ్మవారులాగా ఉన్నారంటున్నారు. నేను ఎలాంటి పాత్రలు చేయాలి? గ్లామరు పాత్రలా? పెర్‌ఫామెన్స్ పాత్రలా? రమ్యకృష్ణ డైలమాలో ఉంది.

వుందా?... ఎన్నో సందేహాలు వచ్చాయ్ అతనిలో. భార్య మొహంలోకి సూటిగా చూశాడు.

"ఏమిటి సరస్వతీ, నువ్వంటున్నది? ఈ రోజు; వింతగా మాట్లాడుతున్నావేంటి! నామీద మోజు పెంచుకున్న అమ్మాయా? మనింటికి వస్తోందా? ఎవరది? నీకేం మతి భ్రమించడం లేదుకదా! ఇన్నేళ్ళ మన దాంపత్య జీవితంలో, ఇదేనా నువ్వు నన్ను అర్థం చేసుకున్నది? నామీద అటువంటి అభియోగం తీసుకురావడానికి, నీకు ఎట్లా మనసొచ్చింది సరూ!" బాధపడుతూ అన్నాడు ప్రకాశం. అతని స్వరంలో సన్నని జీర ధ్వనించింది.

సరస్వతి చెక్కు చెదరలేదు.

"ఎలా నోరొచ్చిందా? ఆధారాలు లేకుండా, మిమ్మల్ని నిందించేంత తెలివితక్కువదాన్ని కానండీ నేను. అయినా, మీరు ఎందుకిలా మారిపోయారో, అర్థం చేసుకోలేకపోతున్నానండీ!" కంట తడిబెట్టుకుంటూ, రుద్ధస్వరంతోనే అంది.

ప్రకాశం చలించిపోయాడు.

"కంటతడిపెట్టుకోకు సరూ... నేను చూళ్ళేను. అద్దంతా నీ అపోహ. నీ భ్రమ. నేను ఎప్పుడూ మారలేదు, మారను. నా అర్థాంగిగా, నేను సర్వదా నిన్ను గౌరవిస్తున్నాను. అందుకు గర్విస్తున్నాను కూడా. అసలు, నీలో ఇటువంటి అనుమానం రావడానికి, అసలు కారణం ఏవిటి సరస్వతీ? చెప్పు.... ఎందుకిలా నన్ను అనుమానిస్తున్నావు, ఎవరో నీ మనసు పాడుచేసి వుంటారు. ఎవరో చెప్పు..." అన్నాడు, ప్రకాశం, చిరుకోపంతో.

"ఎవరు పాడుచేస్తారండీ నా మనసు? అలా ఒకరిమాట వినేదాన్నా ఏంటి? ఒక పోస్టుకార్డు, నాలో ఈ అనుమానాన్ని రేకెత్తించిందండీ" స్థిరంగా అంది సరస్వతి.

అయోమయంగా, భార్యకేసి చూశాడు ప్రకాశం.

"పోస్టుకార్డా?" నివ్వెరబోయి ప్రశ్నించాడు.

"ఔనండీ! పోస్టుకార్డే! అదే, నా కళ్ళు తెరిపించింది." అంది సరస్వతి.

"ఏదీ ఆ పోస్టుకార్డు? చూపించు" ఏవీ అర్థంగాక, ఆసక్తిగా అడిగాడు ప్రకాశం.

"ఇప్పుడే తీసుకొస్తానుండండి" అంటూ, చరచరా లోపలికి వెళ్ళి, బీరువాలో తను దాచిన పోస్టుకార్డ్ తెచ్చి భర్తకి అందించింది విసురుగానే.

ఆ వుత్తరం చదువుకున్న ప్రకాశం, ఫకాల్న నవ్వేశాడు.

సిగ్గెగ్గులు లేకుండా, భర్త అలా నవ్వుతున్నందుకు, సరస్వతికి మరింత ఒళ్ళు మండిపోయింది.

"సిగ్గులేకుండా, నవ్వుతున్నారేవిటండీ? ఈ విజయ ఎవరు?" కోపంగానే అంది.

"సిగ్గెందుకే సరూ? నీకు అనుమానం రేకెత్తించింది ఈ ఉత్తరం అన్నమాట! మైడియర్ భార్యామణి, ఈ ఉత్తరం రాసింది, 'విజయ' అనే అమ్మాయి కాదు. నా స్నేహితుడు విజయసారధి. వాడెప్పుడూ సంతకాన్ని 'విజయ' అనే పెడతాడు. మేం వాణ్ణి ఆ పేరుతోనే పిలుస్తాం. ఇప్పుడు అర్థమయ్యిందా?" నవ్వుతూనే అన్నాడు. ప్రకాశం.

ఈసారి ఆశ్చర్యపోవడం సరస్వతి వంతయ్యింది.

"మీరు చెప్పింది నిజమా?" కాస్తంత మనసు కుదుటపడినా, ఎక్కడో ఇంకా అనుమానం వుండనే వుంది.

"అక్షరాలా నిజం సరూ!" అన్నాడు ప్రకాశం.

సరస్వతి, సన్నగా నవ్వుకుంది.

"అయినా, మీ స్నేహితుడికి, ఇదేం బుద్ధండీ! అమ్మాయి పేరుతో వుత్తరం రాయడం యేవిటండీ!" అంది.

"వాడి పేరులో ఒక భాగం, విజయ. ఇట్లాంటి సమస్యలు రావచ్చునని, 'విజయ' అని సంతకం పెట్టొద్దురా అని ఎన్నిసార్లు చెప్పినా వినడు. రేపు ఎలాగూ వాడు వస్తున్నాడు కదా, నువ్వే వాడికి బుద్ధి చెప్పు. ఇదిగో, పువ్వులు తీసుకుని వెళ్ళు... చక్కగా ముస్తాబైరా. ఈ వయసులో కూడా నువ్వు...." అని ప్రకాశం ఏదో అనబోతూవుంటే, సరస్వతి భర్తనోరు మూసేసింది.

"ఇహ చాలించండి మహాశయా.." అంటూ పువ్వుల పొట్లం పట్టుకుని లోపలికి తుర్రుమంది.

నవ్వుకున్నాడు ప్రకాశం.

★ ★ ★

మర్నాడు, పోస్టుకార్డు రాసిన విజయసారధి వచ్చాడు. ప్రకాశం, విజయసారధి కొద్దిసేపు కబుర్లు చెప్పుకున్నారు.

"సరస్వతీ, ఇలా రావోయ్ ఓసారి..." పిల్చాడు ప్రకాశం.

సరస్వతి లోపల్నించి వచ్చింది.

"ఇదిగో, నీలో ఏనాడూ లేని అనుమానాన్ని రేకెత్తించిన ఆ పోస్టుకార్డు రాసింది వీడే! పేరు విజయసారధి. 'విజయ' అనే సంతకం పెడతాడు." అంటూ విజయసారధిని పరిచయం చేశాడు ప్రకాశం.

ఏదో జరిగి వుంటుందని వూహించాడు విజయసారధి.

"ఏమయ్యింది చెల్లెమ్మా! నా సంతకం చూసి, ఎవరో అమ్మాయి అనుకుని రాద్ధాంతం చేశావా యేవిటి?" నవ్వుతూ అన్నాడు విజయసారధి.

"చెప్పవే చెప్పు" నవ్వుతూనే అన్నాడు ప్రకాశం.

"ఔను అన్నయ్యగారు! నేనేకాదు - ఆ సంతకం చూసి, ఎవరైనా అనుమానిస్తారు. మీరు అలా సంతకం చెయ్యడం తప్పుకదా!" అంది సరస్వతి.

విజయసారధి చిన్నబుచ్చుకున్నాడు.

"నిజమే చెల్లాయ్. అది తప్పే. ఇంకెప్పుడూ ఆ పేరుతో సంతకం చెయ్యనమ్మా. నన్ను క్షమించు. ప్రకాశం నువ్వూ క్షమించరా" అన్నాడు పశ్చాత్తాపంతో.

ప్రకాశం, సరస్వతి నవ్వేశారు. నవ్వలేక నవ్వాడు విజయసారధి.